కరీంనగర్

కాంగ్రెస్ పార్టీలో ఇక నామినేటెడ్ పదవుల జాతర ప్రారంభం కానున్నది. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే వెంటనే ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు నామినేటెడ్ పదవుల్లో భర్తీ చేయదలచిన నేతల పేర్లను ముఖ్యమంత్రికి అందజేయాలని ఆదేశించ డంతో ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉన్న మార్కెట్ కమిటీలు, వివిధ కార్పొరేషన్ల, దేవాల యాల కమిటీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, గ్రంథాలయ సంస్థలు, ఆత్మ కమిటీలతో పాటు ఇతర నామినేటెడ్ పోస్టుల పదవులకు మోక్షం లభించనున్నది. స్థానిక సంస్థల ఎన్నికలలో గానే ఈ పదవుల భర్తీ చేయాలని ఖర్గే స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఇక ఈ ప్రక్రియ పెండిం గ్‌లో పడే అవకాశమే లేదని భావిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మంత్రులకు, డీసీసీ అధ్యక్షులకు, ఇతర ముఖ్య నేతలకు మధ్య ఏమైనా విబేధాలున్నా సర్దుకుని సమన్వయంగా నామినేటెడ్ పదవులకు ప్రతిపాదనలు పంపించాలని ఖర్గే ఆదేశించారు. స్థానికంగా గ్రామీణ స్థాయిలో ఉండే శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు నామినేటెడ్, పార్టీ పదవులను పొందడం ద్వారా ఉత్సాహంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం చేకూర్చిపెడతారని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నది.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 05-7-2025 పేజీలు : 10




# కాంగ్రెస్‌లో నామినేటెడ్ సందడి

- ఖర్గే ఆదేశాలతో భర్తీకానున్న పదవులు - ఆశావహుల్లో కొత్త ఉత్సాహం
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నిర్ణయం - మార్కెట్, కార్పొరేషన్, ఆలయ పదవులకు మోక్షం

# జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కొనరావుపేట:జూలై.4(ప్రజా జ్యోతి)

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలుకు అదనపు మౌలిక వసతుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

మిగతా 3లో...

# వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

9



# గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గుజ్జల రామకృష్ణారెడ్డి



**సుల్తానాబాద్ జులై 4 (ప్రజా జ్యోతి)**
గ్రామస్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని 420 హామీలు ఇచ్చి 16 నెలలోనే ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకత ఏర్పడిందని ప్రస్తుతం ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని ప్రపంచ దేశాలు గర్వించదగ్గ స్థాయికి 11 సంవత్సరాల లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని తీసుకుపోయారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీజేపీ సత్తా చాటేలా కార్యకర్తలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ మునిగిపోయే నా లాంటిదని ప్రజలు ఆ పార్టీని నమ్మే స్థితిలో లేరని అన్నారు. 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారన్నారు. జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, కమని రాజేంద్రప్రసాద్, కొమ్ము తిరుపతి, లింగ రెడ్డి,నారాయణ స్వామి, జ్యోతిబసు, నిర్మల, వనజ, చాతరాజు రమేష్, రఘుపతి రావు, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, భాగ్యలక్ష్మి, దొంగల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, కొమ్మిడి తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, శశి వర్ధన్ లతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న ఇసుక..

**10 గంటలకు అనుమతి ఉంటే ఏడు గంటలకే వాగులోకి వెళ్తున్న ఇసుకసురులు.**

**అక్రమార్కులపై కొరడా ఝూలిపించిన రెవెన్యూ అధికారులు.**

**కఠిన చర్యలు తీసుకుంటామన్న తహసిల్దార్ సుజాత**



**ప్రజాజ్యోతి ఎల్లారెడ్డిపేట జూలై 4.**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని మానేరు వాగు ఇసుక రీచ్ నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతి తీసుకుని పక్కదారిలో తరలిస్తున్న ఇసుకను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ గౌడ్ పట్టుకున్నారు. మండలంలోని పలుగ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలో మానేరు వాగునుంచి ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఇసుక తీసుకెళ్లేందుకు 39 ట్రాక్టర్లకు అనుమతి మంజూరైంది. ఈ అనుమతులను మండల తహసీల్దార్ డి. సుజాత ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ ఇచ్చారు. అయితే, అనుమతులతో పేర్కొన్న సమయానికి ముందే సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్దాపూర్ తో పాటు మరో రెండు గ్రామాలకు తరలింపునకు ప్రయత్నించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ గౌడ్ కు సమాచారం అందింది. దీంతో ఆయన తక్షణమే వెంకటాపూర్ ఇసుక రీచ్‌కు వెళ్లి 30కి పైగా ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఆర్ఐపై డ్రైవర్లు తిరగబడే ప్రయత్నం చేయగా, వెంటనే సమాచారం అందుకున్న బ్లూ కోర్ట్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమర్థవంతంగా సర్దుమనిగించారు. పట్టుబడిన ట్రాక్టర్లలో 13 ట్రాక్టర్లను తహసీల్దార్ ఆదేశాల మేరకు కార్యాలయానికి తరలించామని, మిగతా ట్రాక్టర్లు పరారైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పరారైన ట్రాక్టర్ల కోసం గాలింపు జరుపుతుండగా, సంబంధిత డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు కూడా తెలిపారు...



**ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము:- తహసీల్దార్ సుజాత**

అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సుజాత మీడియాకు వెల్లడించారు.. ఇసుకాసురుల ఆగడాలకు ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే తమకు సమాచారం అందించాల్సిందిగా ప్రజలను కోరారు.

## స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించిన
## వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయి కిరణ్

**సుల్తానాబాద్ జులై 4 (ప్రజా జ్యోతి)**
స్వామి వివేకానంద నీ ప్రతి యొక్క యువత ఆదర్శంగా తీసుకోవాలని వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ అన్నారు స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ తో కలిసి వివేకానంద పాఠశాలలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రిన్సిపల్ సాయికిరణ్, ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ మన సమాజం ఎలా రూపుదిద్దుకోవాలనే విషయంలో



స్వామి వివేకానంద గారి ఆలోచనలు, మనకు దారి దీపం లాంటివి అన్నారు. మన చరిత్ర పట్ల, మన సాంస్కృతిక వారసత్వం పట్ల గర్వాన్నీ, ఆత్మవిశ్వాస భావననూ ఆయన జాగృతం చేశారని తెలిపారు. సేవాపథంలో ముందుకు సాగిపోతూ ఉండాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో పి ఈ టి ఇక్బాల్ తో పటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**జమ్మికుంట, జూలై04( ప్రజాజ్యోతి):**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8వ వార్డుకు చెందిన అల్లపు చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న 8వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిడుగు భాగ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన అల్లపు లక్ష్మి కి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అల్లపు లక్ష్మి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 4**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు రోశయ్య 92వ జన్మదిన వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చందర్రావు ఏ పి ఓ మంజుల సీనియర్ అసిస్టెంట్ రంగు రవి టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి
## కొణిజేటి రోశయ్య సేవలు స్ఫూర్తిదాయకం

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**సుల్తానాబాద్ జులై 4 (ప్రజా జ్యోతి)**



మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కమిషనర్ రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా కొణిజేటి రోశయ్య 90వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరుపొందినారు. ఆయన అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్, ఏఈ రాజ్ కుమార్ వార్డ్ ఆఫీసర్ల తో పాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## కార్గే సమావేశం హైదరాబాదుకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 4**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులో కార్గే సమావేశానికి శుక్రవారం రోజున తరలి వెళ్లారు వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఎంపిటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచల సదానందం మాజీ ఎంపిటిసి మొగిలి సదానందం మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

### ఏకలవ్య మోడల్ స్కూల్ వంట గదినీ

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కొనరావుపేట:జూలై. 4(ప్రజా జ్యోతి)**





మండలం లోని మర్రిమడ్ల గ్రామంలో ఏకలవ్య మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తనిఖీ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశానికి ముందుగా హాస్టళ్ పరిసరాలు, కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, బియ్యం, త్రాగు నీరు, తదితర అంశాలు తనిఖీ చేసారు.

## సీసీ రోడ్డు పనిని ప్రారంభించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జులై 4

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి వ్యవసాయ కార్యాలయం వరకు రూపాయలు ఐదు లక్షలతో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ఎంపీటీసీ లు రావి సదానందం పొట్యాల మొండయ్య బంగారు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆషాడపు సురేష్ నేదురి రమేష్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ రామచంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి భూముల సర్వేను మరోసారి అడ్డుకున్న రైతులు



**రామగిరి, జూలై 4 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ శివారులోని మేడిపల్లి భూములపై ఎంజాయ్మెంట్ సర్వే నిమిత్తం శుక్రవారం ఫీల్డ్‌లోకి వచ్చిన రెవెన్యూ అధికారులను స్థానిక రైతులు మరోసారి అడ్డుకున్నారు. మూడు నెలల క్రితమే ఇదే విషయంలో రైతులు వ్యతిరేకత వ్యక్తం చేయాగ, ప్రభుత్వం ప్రజాభిప్రాయం సేకరించకుండా సర్వేకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం భూములు తీసుకోవాలన్న ప్రభుత్వ యత్నానికి తాము పూర్తిగా వ్యతిరేకమని "ఈ భూములు మా జీవనాధారం. తాము ఎన్ని సార్లు వచ్చినా అడ్డుకుంటామే కానీ భూములు ఇవ్వము" అని తేల్చి చెప్పారు. అధికారులపై ఒత్తిడి పెరగడంతో, వారు పై అధికారుల సూచన మేరకు అక్కడి నుంచి వెనుదిరిగారు. ఈ నిరసనలో కొండు లక్ష్మణ్, భద్రపు కృష్ణమూర్తి, ఉనగొండ మధుకర్, మండల శంకర్, భరత్, సాల్పులా లక్ష్మణ్, చీదురాల శివ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో రాణించి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలి

### - పెద్దపల్లి ఏసీపి గజ్జి క్రిష్ణ యాదవ్




**జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై04, (ప్రజాజ్యోతి):**

పెద్దపల్లిలో మహాత్మ జ్యోతిభాపూలే పాఠశాల, కళాశాల విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో అసిస్టాంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గజ్జి క్రిష్ణ యాదవ్ పాల్గొని మాట్లాడారు. మనకు ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తల్లి తండ్రి తరువాత ఒక గురువు మాత్రమే మన ఎదుగుదలకు దోహదపడతారని విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. తాను కూడా గురుకులంలోనే చదివానని గురువులు నేర్పిన చదువుతో ఉద్యోగం సాధించి అంచెలంచెలుగా ఎదిగి మీ ముందు నిల్చున్నానని ఆయన బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు. సినిమాలు వేరు జీవితం వేరని ఇంటర్ నెట్ ప్రపంచంలో మంచి చెడు తెలుసుకొని మంచిని స్వీకరించాలని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసవుతూ యువత పెడదారి పడుతున్నారని సక్రమ మార్గంలో పయనిస్తే జీవితం పూల వనంలా మారుతుందన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు తారసపడినా భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా చదువుల్లో బాలికలదే పై చేయి ఉందని ఈ విద్యా సంవత్సరం కూడా బాగా చదవాలన్నారు. తల్లి దండ్రులతో ప్రేమగా ఆప్యాయంగా నడుచుకోవాలని క్రమశిక్షణతో మంచి పేరు తెచ్చుకొని జిల్లా కీర్తిని చాటాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సమాజంలో మత్తుపదార్థాలను నిర్మూలించాలంటూ ప్రతిజ్ఞ చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, జ్యోతిబాపూలే కళాశాలల ఆర్ సీఓ ఎం.అంజలి, ప్రిన్సిపల్ మణిదీప్తి, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంకు తరలివెళ్లిన రామగిరి కాంగ్రెస్ నాయకులు

**రామగిరి, జులై 04 (ప్రజాజ్యోతి)**

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనానికి రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో భారీగా నాయకులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు బండారు సదానంద నేత, మాజీ సర్పంచులు కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, తీగల సమ్మయ్య ముదిరాజ్‌తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్, కొలిపాక సారయ్య, సందేల కుమార్,



ఆయిందాల కొమరయ్య, కల్వల శంకర్, పుల్లెల కొమురయ్య తదితరులు హాజరయ్యారు. పార్టీ బలోపేతంపై నాయకులు చర్చించారు.

# జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కొనరావుపేట:జూలై. 4(ప్రజా జ్యోతి)**

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలుకు అదనపు మౌలిక వసతుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కు 5 కోట్ల 14 లక్షల రూపాయలతో చేపట్టిన అదనపు మౌలిక వసతుల నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. విద్యార్థులు మార్చి ఫాస్ట్ , సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన వైజ్ఞ విజ్ఞాన పరికరాలు ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు తిలకించి వాటి వివరాలను ఆరా తీశారు. అనంతరం ఏఐ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి తరగతి లో విద్యార్థులతో విద్యాభ్యాసన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకలవ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5 కోట్ల 14 లక్షల రూపాయలతో స్టాఫ్ క్వాటర్స్, కాంపౌండ్ వాల్, అంతర్గత సీసీ రోడ్లు, లైటింగ్, బాలురు బాలికల వార్డెన్ గృహం నిర్మించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ప్రభుత్వం ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్లో అందిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా క్లిష్టమైన సమస్యల పరిష్కారం లభిస్తుందని, నూతన టెక్నాలజీ పిల్లలు అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి మంచి దేశ పౌరులు తయారు కావాలని అన్నారు. భారత దేశము ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డివేని గోపి బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల కార్ బాలాజీ జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ మాజీ సర్పంచులు నాయకులు ప్రిన్సిపల్ ఆర్.ఎస్. యాదవ్, ఉపాధ్యాయులు ,ప్రజా ప్రతినిధులు , విద్యార్థులు , ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

## మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల,జులై 4,( ప్రజాజ్యోతి)**
దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన దావ వసంత సురేష్.తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట తొలి తరపు అమరుడు దొడ్డి కొమురయ్య అని అతని త్యాగం చిరస్మరణీయమని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని సందర్భంగా జగిత్యాల పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.గొల్ల, కుర్మల అభ్యున్నతి కి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గొల్ల కుర్మల ఉపాధి నిమిత్తం గొర్రెలు ఇస్తామని చెప్పి ఇంకా ఎందుకు ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు.దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ని పుణికి పుచ్చుకొని సాధించుకున్న తెలంగాణలో వారి ఆశయ సాధనలకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు దయాల మల్లారెడ్డి, వొళ్ళెం మల్లేశం, భగవాన్ రాజ్,పుల్ల మహేష్, చెట్టి గంగాధర్,అచ్చు రాజమల్లు, రంజిత్,మహేందర్, భార్గవ్, రాజమల్లు,కొమ్మురయ్య,బీ ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు,చింత గంగాధర్, నీలి ప్రతాప్, మధుకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## “జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎం పోషన్ తనిఖీ “

### పిల్లలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**జగిత్యాల టౌన్, జులై04, ప్రజాజ్యోతి:**
జిల్లాలో పీఎం పోషన్ అమలు లో భాగంగా జిల్లా కేంద్రం నందు గల ప్రభుత్వ పురానిపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున 2025 జులై 04 న పీఎం పోషణ్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేసారు పురానిపేట పాఠశాలను సందర్శించి భోజనం నిర్వహణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులకు ఖచ్చితంగా మెను ప్రకారంగా, శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించినారు. పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు పాఠశాల చుట్టూ తిరిగి పరిసరాల శుభ్రతను పరిశీలించారు పాఠశాల లో చదువుతున్న ఎనిమిదో తరగతిలోని విద్యార్థులను సాంఘిక శాస్త్రంలోని మొదటి పాఠ్యాంశాన్ని గుర్చి పలు ప్రశ్నలు వేసి రీడింగ్, రైటింగ్ లాంటి అంశాలు నేర్పించాలని విద్యార్థులకు మొదట బేసిక్స్ నేర్పిన తర్వాతనే పాఠ్యాంశాన్ని ప్రారంభించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. తదుపరి విద్యార్థులతో కలిసి భోజన సమయానికి పదో తరగతి విద్యార్థులతో కూర్చొని భోజనం చేసి విద్యార్థులను భోజన తీరు పట్ల కొన్ని విషయాలను తెలుసుకొనిప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఇన్చార్జి డిఈఓ సత్యనారాయణ, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 100రోజుల ప్రణాళిక పనులను త్వరగా పూర్తి చేయాలి



**జగిత్యాల టౌన్,జులై04,ప్రజాజ్యోతి**
జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ,డ్రెయిన్‌లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గోవిందపల్లి కాలువ (6వ వార్డు), రామాలయం పక్కన ఉన్న ఏండోమెంట్ భూములు (18వ వార్డు) పెద్ద నాలా, ఎస్ ఆర్ ఎస్ పి కాలువ వద్ద (1వ వార్డు), శంకులపల్లి (14వ వార్డు), సోడా సెంటర్ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రెయిన్‌లు, వాగులు, కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, ఇండోమెంట్ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల మొక్కలు, చెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి, ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలని, ప్రజలకు కనిపించేలా పర్యావరణ పరిశుభ్రత కనిపించాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో, సమయానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గ్రామాల్లో నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎంపీడీవో పూర్ణచంద్రరావు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 4**
గ్రామాల్లో గల పంపు నీళ్లు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో పూర్ణచంద్రరావు పంపు ఆపరేటర్లకు సూచించారు కాలువ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున పంపు ఆపరేటర్లు గ్రామ సెక్రటరీ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మహమ్మద్ హరి పు ఏయ్ కోర్నాల్ తో పాటు గ్రామపంచాయతీ సెక్రటరీలు గ్రామపంచాయతీ పంపు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## రూ.300 కోట్ల రింగ్ రోడ్... రియల్ ఎస్టేట్ కేనా?

**రామగిరి, జూలై 4 (ప్రజాజ్యోతి) :**
“ప్రజలకు ఏమి లాభం లేకుండా, మంత్రి సోదరుడి రియల్ ఎస్టేట్‌కి మాత్రమే లాభపడేలా మంథని ఎమ్మెల్యే రూ.300 కోట్ల రింగ్ రోడ్ ప్రాజెక్టు తీసుకొచ్చాడు,” అంటూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌లిలి ఘాటు విమర్శలు చేశారు. కూచిరాజ్‌పల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ “ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోందని, పక్కనే మరో రోడ్డు ఎందుకు? ఎవరి కోసం?” అని ఆయన ప్రశ్నించారు. రింగ్ రోడ్ రూట్ రియల్ ఎస్టేట్ భూముల మధ్యగానే వెళుతుండటంపై సందేహాలు వ్యక్తం చేస్తూ “ఇది అభివృద్ధి పేరుతో జరుగుతున్న రియల్ ఎస్టేట్ దందా” అని అన్నారు. అదే రూ.300 కోట్లు ప్రజలకు నేరుగా మేలు చేసే పనులకు వెచ్చిస్తే అడవిసోమన్‌పల్లి బ్రిడ్జికి ప్రత్యామ్నాయ నిర్మాణం, మానేరుపై కొత్త బ్రిడ్జి, మంథని లోపల ఇంటర్నల్ రింగ్ రోడ్లు వంటి ప్రాజెక్టులతో మండల అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. రాష్ట్రం నెత్తిన అప్పులు ఎక్కుతుంటే, అవసరం లేని రోడ్ల కోసం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేయడం పాపం” అని మండిపడ్డారు. ప్రజలు చైతన్యం కావాలని, మేధావులు మౌనంగా ఉండకూడదని పిలుపునిచ్చారు.

## మాజీ ముఖ్యమంత్రి కె. రోశయ్య ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల టౌన్,జులై 4, (ప్రజాజ్యోతి)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కె. రోశయ్య జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా,ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని తెలిపారు. ఆయన ప్రజాసేవా నిబద్ధత, పరిపాలనలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ సిబ్బంది ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు.

## బీడీల ఆకు కట్ చేసిన పెద్దపులి...

రాయికల్ జులై 4 (ప్రజాజ్యోతి)



మొహరం పండుగను పురస్కరించుకొని రాయికల్ పట్టణంలో పెద్దపులి వేషాల ఆటలు ఆకట్టుకున్నాయి. బుధవారం పులి వేషధారులు సంప్రదాయం ప్రకారం ఇంటింటికీ తిరుగుతుండగా ఓ ఇంట్లో మహిళా బీడీల ఆకు కట్ చేస్తుంది. అక్కడికి వెళ్లిన వేషధారుడు కత్తెర తీసుకొని ఆకు కట్ చేస్తూ ఆకట్టుకున్నాడు. ఆ చిత్రాన్ని పలువురు ఆసక్తిగా తిలకిస్తూ మొబైల్ ఫోన్లలో బంధించారు.

## జగిత్యాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

జగిత్యాల,జులై 4, (ప్రజాజ్యోతి)



జగిత్యాల జిల్లాలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనల మేరకు జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాలను సీజ్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, నూతన నెంబర్ ప్లేట్లనే బిగిస్తూ, ఇకముందు నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ పేర్కొన్నారు .ఈ స్పెషల్ డ్రైవ్ లో, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన , జగిత్యాల రూరల్ ఆర్ఐ



జగిత్యాల రూరల్, జులై 4, (ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ జాబితాపూర్ గ్రామములో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించుచున్న మధ్యాహ్న భోజనం పథకమును పరిశీలించిన జగిత్యాల రూరల్ మండలం రెవెన్యూ ఇన్స్ పెక్టర్ భూమయ్య శుక్రవారం రోజున మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాలను సందర్శించి పాఠశాలలో గల కిచన్ షెడ్డును,స్టాక్ రూమ్ పరిశీలించి భోజన సమయంలో విద్యార్థిని , విద్యార్థులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్న భోజనం గురుంచి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారు అని విద్యార్థులు అధికారులకు నందుకు మాకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నందుకు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో ఉపాధ్యాయుడు పాఠశాల లోని ఉపాధ్యాయులు విద్యార్థులు ఫాల్గొన్నారు.



# భారత్ సురక్ష సమితి వారిచే నాయకులకు నివాళులు

**జగిత్యాల టౌన్, జులై 04, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణములో వివేకానంద స్టేడియంలో స్వామి వివేకానంద వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు స్వామి వివేకానంద స్టేడియం లో 2025 జూలై 4 స్వామి వివేకానంద వర్ధంతి, వీర యోధుడు అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భముగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఈరోజు ఒక ప్రత్యేక రోజువిద్యా విప్లవానికి మార్గదర్శకుడు – వివేకానందుడు, స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీరుడు – అల్లూరి సీతారామ రాజు అని అన్నారు .ఈ మహానుభావులకు భారత్ సురక్ష సమితి తరపున హృదయపూర్వక నివాళులు అర్పించడం వారి జీవితం మనకు మార్గదర్శకం కావాలిఅని అన్నారు వివేకానందుని ఆలోచనలు – యువతకు స్ఫూర్తి. అల్లూరి త్యాగం – దేశభక్తికి ప్రతీక అని కొనియాడారు. వారి ఆశయాలను మన జీవనవేదికగా మార్చుకుందాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్



ఏ సి ఎస్ రాజు, అక్కినపెల్లి కాశీ నాదం, పుప్పల సత్యనారాయణ, సింగం గంగాధర్ , చిట్ల గంగాధర్ , నరెందుల శ్రీనివాస్ , గంద్ర ప్రవీణ్ రావు, వేముల దేవరజం , బండారి.మల్లికార్జున్ , బండి.సత్యనారాయణ, మ్యాన సుధాకర్, గదాసు భూమన్న, ఎడమల వెంకట్ రెడ్డి , పోచంపెల్లి రాజేందర్, విటల్ , బశెట్టి.దుబ్బరాజం , తునికి అంజన్న, కొత్తకొండ బలాన్న, నరేందర్, గజోజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య యత్నం కేసులో ముగ్గురు నిందితులకు 5 సం.ల కఠిన కారాగార శిక్ష ఒక్కరికీ 1500 రూపాయల జరిమాన

**కీలక తీర్పునువెలువరించిన అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ.**

**ఎనేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు**

**జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల క్రైమ్, జులై 04, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య యత్నం కేసులో జగిత్యాల అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ శుక్రవారం రోజు కీలక తీర్పును వెలువరించారుఈ కేసులో మొత్తం ముగ్గురు నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.కేసు వివరాళ్ళోకి వెళ్తే దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం2019 ఆగస్టు 16న ఉదయం 09:00 గంటలకు పిర్యాదిదారుడు తన తల్లి, అన్నయ్య, మేనల్లుడుతో కలిసి కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పనికి హాజరవుతున్నారు ఆ సమయంలో ఆయన కాపలాదారులు తోట అనిల్ నారాయణ (32 సంవత్సరాలు), ఆయన అన్నయ్య తోట మారుతి నారాయణ (35 సంవత్సరాలు) ఆయన భార్య తోట జ్యోతి ఎం.కాపు, అందరూ రాములపల్లి (5) వంశస్థులు. వీరందరూ తమ వ్యవసాయ భూముల వివాదాలను దృష్టిలో ఉంచుకుని, అలాంటి శత్రుత్వంతో, కౌబార్, గొడ్డలి వంటి ప్రాణాంతక ఆయుధాలను పట్టుకుని అక్కడికి వచ్చి వారిపై దాడి చేశారు. మొదట వారు అతని అన్నయ్య తలపై కౌ కర్రతో కొట్టారు, అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో కడుపులో ఎడమ వైపున కూడా పొడిచారు, దీని కారణంగా అతని అన్నయ్య కిందపడి స్పృహ కోల్పోయాడు. తరువాత వారు అతని తల్లి తలపై కర్రతో కొట్టగా తీవ్ర గాయాలయ్యాయి. అతని అన్నయ్య, తల్లిని చూసి, అతను భయపడి అక్కడి నుండి తప్పించుకుని కడారి జనార్ధన్ ఇంటి వెనుక ఉన్న గడ్డి కుప్పలో దాక్కున్నాడు. వారు కూడా అతన్ని చంపడానికి మారణాయుధాలతో అతనిని వెంబడించి సమీపించారు, అతను వారి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పుడు, వారు అతని మెడ, తలపై కౌ కర్రతో కొట్టారు. తరువాత అతను ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇస్తానని బిగ్గరగా అరుస్తూ జనార్ధన్ ఇంటి లోపలికి పరుగెత్తాడు, లోపలి నుండి తలుపులు మూసుకున్నాడు. పోలీసులు వస్తారనే భయంతో, నిందితులు అక్కడి నుండి పారిపోయారు. తోట అనిల్, తోట మారుతి, తోట జ్యోతి లపై అవసరమైన చర్యలు తీసుకోవాలని తోట మహేందర్ పిర్యాదు ఇవ్వగా. ఆ ఫిర్యాదుపై, అప్పటి ఎస్ ఐ.బి జీవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టు లో ప్రవేశ పెట్టడం జరిగింది. సాక్షులను విచారించిన జడ్జి నేరస్థులు ఏ1 నుండి ఏ3 వరకు ఉన్న నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. 1500/- చొప్పున జరిమానా విధించడం జరిగింది అని తెలిపారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, చేసిన నేరానికి శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు. ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. మల్లికార్జున్ , దర్యాప్తు అధికారులు అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.జీవన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి ఏం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కెవి.సాగర్, సి ఏం ఎస్ కానిస్టేబుల్ త్రివేణ్, కిరణ్ కుమార్, లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు

# డాక్టరేట్ పొందిన వ్యాయామ ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల టౌన్, జులై04,ప్రజాజ్యోతి**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగాపూర్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఫిజికల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా రవీందర్‌ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లుబోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## సింగరేణి గని ప్రమాదం లో కార్మికుడికి గాయాలు



**గోదావరిఖని , జులై 4(ప్రజా జ్యోతి):** సింగరేణి ఆర్జి వన్ 11 ఇంక్లైన్ లో ప్రమాదం జరిగింది.ప్రమాదంలో ఒక కార్మికుడు గాయపడ్డాడు.శు క్రవారం ఉదయం9 గంటల షిఫ్ట్ లో దానిలోని 50వ లెవల్ లో జి.శ్రీకాంత్ అనే బదిలీ వర్కర్ విధులు నిర్వహిస్తుండగా రూఫ్ ఫాల్ అయింది.ఈ ప్రమాదంలో రూఫ్ మీద పడడంతోశ్రీకాంత్గాయపడ్డాడు.మెడపై గాయాలయ్యాయి.హుటాహుటిన శ్రీకాంత్ ను స్థానిక ఏరియా హాస్పిటల్ కి తరలించారు.ఏరియా ఆసుపత్రి వైద్యులు శ్రీకాంత్ కు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తున్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాంత్ ను గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం,వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్,పిట్ కార్యదర్శి శంకర్,సాయన్న,ఇతర కార్మిక సంఘాల నాయకులు పరామర్శించారు.

### శాలపల్లి ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరీఫైర్ అందజేత



**హుజురాబాద్, జూలై04( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ మండలం శాలపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి డాక్టర్ మ్యాదర శ్రీనివాస్ 15వేల విలువ వాటర్ ప్యూరీఫైర్ ను విరాళంగా అందజేశారు. శుక్రవారం ఆయన తల్లిదండ్రులు మ్యాధర ప్రమీల- ప్రభాకర్ లతో వాటర్ ప్యూరిఫైయర్ మిషన్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. చిన్నతనంలో ఇదే పాఠశాలలో చదివి తను ఉన్నత స్థానంలో నిలిచానని, అందుకే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలకు వాటర్ ప్యూర్ ఫైర్ అందజేసినట్లు తెలిపారు.. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినట్లయితే మరింత ఆర్థిక సహాయం చేసి విద్యార్థుల భవిష్యత్ కి తోడ్పడనునట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శారద మాట్లాడుతూ చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని నేడు పాఠశాలకు సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. వాటర్ ప్యూరిఫైయర్ పాఠశాలలో అందించినందుకుగాను పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో చిన్నక్క మల్లారెడ్డి, జడల అశోక్, మాజీ ఉపసర్పంచ్ విద్యా సాగర్ రెడ్డి, హైమావతి, కృష్ణ,ఉపాధ్యాయులు సతీష్, పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల రమేష్ పాల్గొన్నారు.

### ఎల్ బి స్టేడియంలో కొమ్మి రెడ్డి

**మెట్ పల్లి ప్రతినిధి, జులై 4, ప్రజా జ్యోతి:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన గ్రామ శాఖ అధ్యక్షుల మండల అధ్యక్షుల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ పరిధిలో గల వార్డు ఇంచార్జ్ ల సమావేశానికి హాజరైన కొమిరెడ్డి లింగారెడ్డి, పార్లమెంట్ పరిధి లో గల కాంగ్రెస్ నేతలు ఈ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు రాబోవు స్థానిక ఎన్నికల్లో గెలుపు కొరకు దిశా నిర్దేశం చేసినారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రామచ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి వెల్లడి..**



**చిగురుమామిడి జూలై 04(ప్రజా జ్యోతి):** :అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇడ్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని మాస్టిన్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. రామంచ గ్రామంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లామని,మాస్టిన్ కాలనీలో చాలామంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేక ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయలేకపోయిందన్నారు.ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇడ్లు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి,చిగురుమామిడి తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లామని సంపత్ రెడ్డి చెప్పారు.నిరుపేదలు ఎవరు అధైర్యపడవద్దని అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉండటమే లక్ష్యం అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి మాస్టన్ కాలనీ నిరుపేదలను మోసం చేసిందని,డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని శిలాఫలకం వేసి ఓట్లు వేయించుకొని వారిని దగా చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పే ప్రభుత్వం కాదని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యం లో ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతోటే పని చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి,దొబ్బల బిక్షపతి,కాత తిరుపతి,వర్గాల ఐలయ్య, పైసా సంజీవ్,దర్శనం సంపత్,దర్శనం నరసయ్య,ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు దర్శనం మధురవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# రొడ్డు సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-నగరంలో అవసరమైన రొడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి**

**-అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు చర్యలు**

**-పోలీస్ అధికారులతో ఇసుక, మట్టి తరలింపు, సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు వంటి పలు అంశాల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై-4:** రొడ్డు సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పోలీస్ అధికారులతో ఇసుక, మట్టి తరలింపు, సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు వంటి పలు అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి కరుణాకర్ లతో కలిసి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నగరంలో ముఖ్యమైన 16 రొడ్ల ను గుర్తించి ట్రాఫిక్ లైట్ ఏర్పాటు, వాహనాల వేగాన్ని నియంత్రణకు అవసరమైన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. మీడీయన్ దగ్గర రేడియేషన్ స్టిక్కర్ , రొడ్డ పక్కన అవసరమైన సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, అన్నారు. నగరంలో వర్షాల వల్ల నీరు ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్.కె.ఆర్ అధికారులకు సూచించారు. మంథని రొడ్డు, బస్టాండ్ వద్ద రైల్వే స్టేషన్ రోడ్డు లో ఫ్రీ లెఫ్ట్ ఉండేలా లెఫ్ట్ సైడ్ విస్తరణకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భూమి అందుబాటులో ఉందని, పనుల వారం రోజులలో ప్రారంభించాలని అన్నారు. నగరంలోని రోడ్ల పై ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని అన్నారు.మిడియన్ పై ఉన్న మొక్కల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో వ్యూహాత్మకంగా ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర సిసి కేమేరాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని గుర్తించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఈ సిసి కేమేరాలను జిల్లా పోలీసు కమాండ్ కంట్రోలై రూమ్ కు అటాచ్ చేయాలని, ఇక్కడ మంచి ఫలితాలు వస్తే గోదావరిఖని, మంథని లో సైతం అమలు చేయవచ్చని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ లో కొన్ని ఫేక్ దరఖాస్తులు వచ్చాయని వెరిఫై చేయాల్సిందిగా హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, దీనిలో పోలీస్ శాఖ అధికారులు తమ సహకారం అందించాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్/ స్మైల్ కార్యక్రమంలో రెస్క్యూ చేసిన బాల కార్మికులను తప్పనిసరిగా పాఠశాలల్లో జాయిన్ చేయాలని అన్నారు.జిల్లాలో భారీ వర్షాల సమయంలో వాగులు, చెరువుల , నీటి వనరుల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. విపత్తు నిర్వహణ కు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సినియర్ సిటిజన్ యాక్ట్ కేసుల్లో ఆర్.డి.ఓ. , తహసిల్దార్ ఆర్డర్ లను క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా పోలీసులు సహకరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని అన్నారు.మంథని వైపు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులు అందుతున్నాయని, రాత్రి సమయంలో ఎటువంటి ఇసుక తరలింపు అనుమతులు లేవని, జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, ఏసిపి ట్రాఫిక్ శ్రీనివాస్ , రవాణా అధికారి రంగా రావు, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగ అభివృద్ధికి ఆదర్శవంతమైన అడుగు

**- త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయం స్థాపన- భూమి పూజ చేయనున్న శ్రీ అమిత్ షా**

**- డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ వెల్లడి**

**చిగురుమామిడి జూలై 04(ప్రజా జ్యోతి):** ఈనెల జూలై 5న గుజరాత్‌లోని ఆనంద్‌లో దేశంలోనే మొట్టమొదటి జాతీయ స్థాయి సహకార విశ్వవిద్యాలయం త్రిభువన్ కు కేంద్ర హోం మంత్రి,సహకార మంత్రి అమిత్ షా భూమి పూజ నిర్వహించనున్నారని డాక్టర్ ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం సహకార రంగంలో విద్య, శిక్షణ, పరిశోధనను సమన్వయపరచి ప్రొఫెషనల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏర్పాటవుతోంది. ఈ విశ్వవిద్యాలయం సహకారంతో సమృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చేందుకు మార్గదర్శకంగా నిలవనుందని డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. పాక్స్, డెయిరీ, ఫిషరీస్ సహా వివిధ సహకారి సంస్థల్లో పని చేస్తున్న లక్షలాది మంది సిబ్బంది, బోర్డు సభ్యుల శిక్షణకు ఇది కీలక కేంద్రంగా మారనుందన్నారు. ఈ విధంగా భారత్ అంతర్జాతీయ సహకారి సంవత్సరం 2025సందర్భంగా ప్రపంచానికి ఒక ఆదర్శాన్ని అందించగలదని డా. ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ తెలిపారు. సభ్యులు ఆల్ ఇండియా ఆథర్స్ గ్రూప్, సహకార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ఒక పత్రిక ప్రకటన ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడుతుండడం గొప్ప గౌరవ విషయం అని డాక్టర్ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

# సుస్థిర మైనింగ్ విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి

**-బాధ్యతయుత మైనింగ్ ప్రక్రియను నిర్వహించాలి**

**-మూసిన గనులను ప్రజోపయోగంగా ప్రకృతివనంగా తీర్చిదిద్దాలి**

**-కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

**గోదావరిఖని , జూలై 4(ప్రజా జ్యోతి):** వికసిత్ భారత్ లో భాగంగా దేశంలోని వివిధ ఖనిజ పరిశ్రమలు తమ ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సంస్థ,కేంద్ర బొగ్గు,గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణహిత,బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సదస్సుకు దేశంలోని పబ్లిక్ సెక్టార్‌లో పనిచేస్తున్న మైనింగ్ కంపెనీలు,అంతర్జాతీయ మైనింగ్ సంస్థల నుంచి సుమారు 8 దేశాలకు చెందిన 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి,ప్రజల పట్ల బాధ్యతాయుతంగా మైనింగ్ ప్రక్రియను నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశ అవసరాలకు అనుగుణంగా తగినంత బొగ్గు,అల్యూమినియం,రాగి తదితర ఖనిజాలను ఉత్పత్తి చేయాలని, ఈ రంగాలలో దేశాన్ని స్వయంసమృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉందన్నారు. అదే సమయంలో ప్రకృతికి నష్టం జరగకుండా,ప్రజలకు ఉపయోగపడే విధంగా బాధ్యతాయుత మైనింగ్ ను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా పటిష్టమైన నిబంధనలను రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. బొగ్గు గనులు ప్రారంభించడంతో పాటు అవి నడుస్తున్నప్పుడు,మూత పడినప్పుడు కూడా ఆ ప్రాంత ప్రకృతికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా,యథాతథస్థితిని నెలకొల్పే విధంగా పరిశ్రమలు చర్యలు తీసుకోవాలన్నారు. తమిళనాడు రాష్ట్రంలో కొన్ని గనులు ఈ విషయంలో దేశానికి ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొన్నారు. మూసివేసిన గనుల




ద్వారా స్థానిక ప్రజలకు తాగు,సాగునీరు అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించారని,ఈ తరహా పద్ధతులను ఇతర పరిశ్రమల వారు కూడా ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు గనుల్లో అనుసరిస్తున్న గనుల మూసివేత విధానాలను ఇతర ఖనిజ పరిశ్రమలలో కూడా అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణహిత మైనింగ్ తో పాటు ప్రజల భాగస్వామ్యంతో వారి అభివృద్ధికి తోడ్పడే విధానాలను మైనింగ్ పరిశ్రమ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు పర్యావరణహిత,ప్రజాహిత మైనింగ్ ప్రక్రియ విషయాలను వివరిస్తూ రూపొందించిన మిషన్ గ్రీన్ బుక్,రిక్లెయిమ్ అనే పుస్తకాలను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర బ్రార్,కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్,సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్,వివిధ పి.ఎస్.యూల సీఎండీలు,బొగ్గు,అల్యూమినియం,రాగి పరిశ్రమల అధికారులు,వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ




**రామగిరి, జూలై 4 (ప్రజాజ్యోతి) :** సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో రత్నాపూర్ గ్రామంలోని ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. నాగేపల్లి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాడేం శ్రీనివాస్ పటేల్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన, ప్రమాదంలో కాలు విరిగి మూడు నెలలుగా మంచానికే పరిమితమైన కుటుంబ పెద్ద పరిస్థితిని తెలుసుకొని, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. "సంతోషాలను పంచుకోవడమే నిజమైన సేవ. యువ బలగం చేస్తున్న సేవా కార్యక్రమాల వల్ల నాకు కూడా ఇలాంటి స్ఫూర్తి వచ్చింది" అని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బుదిగే క్రాంతి, మేకల మారుతి, పాశం శ్రీనివాస్ రెడ్డి, విరగోని సంతోష్, సంధి శ్రీనివాస్ రెడ్డి, వేగోలపు సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమైనవి

**- ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు**




**రామగిరి, జూలై 5 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో జరిగిన రోశయ్య 92వ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రోశయ్య 16 సార్లు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన అరుదైన ఘనత కలిగి ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అంతా సూటిగా, వివాదాల నుంచి దూరంగా కొనసాగించిన సమర్థవంతుడై, ముఖ్యమంత్రి, గవర్నర్ హోదాల్లో ప్రజలకు మేలు చేసిన నాయకుడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గ్రంధి శ్రీనివాస్, వై.వి. శేఖర్ బాబు, బండి సత్యనారాయణ, భాను ప్రసాద్ రావు, రాజేంద్ర కుమార్, బి. సుదర్శనం, జనార్ధనరెడ్డి, కె. ఐలయ్య, షబిరుద్దీన్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -04:** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన పీర్ల సంబరాలు



ఇల్లందకుంట,జూలై04 ( ప్రజాజ్యోతి ):
పల్లె ఒడిన పీర్ల పండుగ కొత్త శోభను తెచ్చిపెట్టింది.ఇల్లందకుంట మండలంలో 18గ్రామాల్లో కేవలం సిరిసేడు, ఇల్లందకుంట లో మాత్రమే పీర్ల పండుగ నిర్వహించడం అనాదిగా వస్తుంది. హిందు, ముస్లిం భేదం లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పీర్ల పండుగ వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.మొహర్రం సందర్భంగా వారం రోజులు పీర్ల ఊరేగింపు సంబురంగా సాగుతున్నది. పల్లె ప్రజలు పీరీలను ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య వీధి వీధి తిరుగుతున్నారు.ఈ నెల 6న జరిగే మొహర్రం పర్వదినంతో ఉత్సవాలు ముగుస్తాయి.

## తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు

**-టిఆర్ఎస్ డి జిల్లా అధ్యక్షుడు నెరేళ్ళ జెపాల్**



జమ్మికుంట, జూలై04( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ డి జిల్లా కమిటీ, మండల కమిటీలు గ్రామ కమిటీలు వేయనున్నట్లు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ జిల్లా అధ్యక్షుడు నెరేళ్ళ జెపాల్ అన్నారు.. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెపాల్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కమిటీ లు ఎన్నికుంటున్నామని తెలిపారు. యువకులు, సీనియర్ నాయకులు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లో సభ్యత్వం తీసుకొని వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పునాది వేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ నుండి అభ్యర్థులకు బీఫాం అందిస్తామని హామీ ఇచ్చారు.

## బస్సులు టైం కి రావట్లేదు

**డి ఎం తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**సానుకూలంగా స్పందించిన అధికారులు**



వీణవంక జులై 04:(ప్రజాజ్యోతి):
వీణవంక మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి ఘన్ముక్ల వెళ్తే దారిలో మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులు రోడ్డుమీద వెయిట్ చేయడం చూసి కార్ ఆపి పిల్లలతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో మాట్లాడుతూ.. బస్సు లేట్ వస్తుంది అని పిల్లలు చెప్పడంతో హుజురాబాద్ బస్ డిపో డిఎం తో ఫోన్లో మాట్లాడడం జరిగింది. టైం కి బస్సు రావాలని పిల్లలకంటే ఏది ఎక్కువ కాదని చెప్పడంతో టైం వేలకే పంపిస్తామని డిఎం చెప్పడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఆక్సిడెంట్ బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**– బస్సు ప్రమాద ఘటనలో మృతుడి భార్యకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ**



కొనరావుపేట:జూలై.4(ప్రజా జ్యోతి):
వేములవాడ నందికమాన్ కూడలి వద్ద జరిగిన బస్సు యాక్సిడెంట్ ఘటనలో కొనరావు పేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన యువకుడు కూన తిరుపతి మరణించగ శుక్రవారం కోనరావుపేట మండల పర్యటనకు వచ్చిన మంత్రి బండి సంజయ్ కుమార్ ను మృతుడు కూన తిరుపతి భార్య కూన లావణ్య, తన కుమారులు ఆదిత్య, హేమంత్, కూతురు అక్షయను కొలనూర్ లో కలిశారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తన భర్త తిరుపతి బస్సు ఆక్సిడెంట్ ఘటనలో చనిపోవడంతో జీవనం దుర్భరంగా మారిందన్నారు. పిల్లల పోషణ కష్టంగా మారిందని ఆర్థికంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలనీ కోరుతూ విజ్ఞాపనపత్రం అందించింది. ఘటన వివరాలు తెలుసుకున్న సంజయ్ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం "ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం'' ప్రారంభం

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రాజెక్టు శక్తి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై-4:
విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం "ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం" ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో ప్రాజెక్టు శక్తి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రాజెక్టు శక్తి కార్యక్రమం అమలు కోసం పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పాఠశాలల్లో విద్యార్థులు తమ పాఠశాలలను సురక్షిత, గౌరవ భరితమైన స్థలంగా భావించి, సమానంగా పాల్గొనే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించబడిందని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మీయత భావం (%ావఅంవ శీట దీవశ్రీశీఅస్త్రఱఅస్త్ర%) పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లింగ భేదం లేకుండా తరగతులలో, పాఠశాల కార్యకలాపాలలో సమానంగా పాల్గొనడానికి అవకాశం కల్పించబడుతుందని, ప్రతి విద్యార్థి గౌరవించబడినట్టు, అంగీకరించబడినట్టు, చేర్చబడినట్టు, మద్దతు లభిస్తున్నట్టు అనుభూతి చెందే వాతావరణాన్ని పాఠశాలల్లో ఏర్పరచడమే దీని లక్ష్యమని అన్నారు. పాఠశాలలోని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కూడా తాము గౌరవించబడినప్పుడు, అంగీకరించబడినప్పుడు తమలో ఉత్తమతనం బయటపెడతారని, అదే విధంగా విద్యార్థులకూ అదే అవకాశాన్ని కల్పించాలని, పాఠశాల వారికో సురక్షిత స్థలంగా అనిపిస్తే మాత్రమే వారు ఉత్సాహంతో తరగతులకు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటి దశగా డేటా సేకరణ చేపడుతున్నారని , విద్యార్థుల భావజాలాన్ని అర్థం చేసుకోవడానికి, అవసరాలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడుతోందని, ఇందులో డేటా ఎలా సేకరించాలి, దాన్ని ఎలా విశ్లేషించాలి అనే అంశాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు



గోదావరిఖని , జులై 4(ప్రజా జ్యోతి) :
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్జీ1 జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ రోశయ్య వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వివిధ శాఖల మంత్రిగా, ముఖ్యమంత్రిగా, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్ గా సేవలందించారని తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రోశయ్య రాష్ట్రానికి,ప్రజలకు అనేక సేవలందించారని గుర్తు చేశారు. ఆర్జీ1 ఇంచార్జ్ ఎస్ఓటు జీఎం ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సిఏంఓఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్,ఏఐటియుసి ప్రతినిధి పద్మ,డివైపిఎం వేణు,సీనియర్ పిఒ హనుమంత రావు,పర్చేస్ అధికారి భీమా,ఏరియా సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి,ఆడిట్ అధికారి మోహన్ రావు,ఎస్టేట్ అధికారి సాంబశివరావు పాల్గొన్నారు.

# వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- పాఠశాల వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలి**

**- ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -04:** ప్రతి పాఠశాల తమ వార్షిక ప్రణాళిక సాధనకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి హెడ్ మాస్టర్ పాఠశాలలో చదివే పిల్లలు విద్యా సంవత్సరం ముగిసే నాటికి కనీస విద్యా ప్రమాణాలు కలిగి ఉండేలా చూడాలని అన్నారు. మ్యాథ్స్ డివిజన్ 60 శాతం, ఆంగ్లం రాయడం, చదవడం తెలుగు చదవడం వంటి విద్యా ప్రమాణాల సాధనకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగితే ఆటోమేటిక్ గా పాఠశాలల పట్ల ప్రజలలో విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఓదెల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఫేషియల్ రికగ్నైంట్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. మండలంలోని పాఠశాలలో టీచర్లు సమయపాలన పాటించాలని అన్నారు. టీచర్లకు సెలవులు మంజూరు విషయంలో నిబంధనలు పాటించాలని, ఒకేసారి టీచర్లు అంతా సెలవులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బోధన ఎలా ఉంటుంది, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాల పై రివ్యూ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వర్క్ బుక్స్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ షెడ్యూల్ ప్రకారం జరగాలని తప్పనిసరిగా 60 శాతం తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభ కు తరలివెళ్లిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు




**ఇల్లందకుంట,జూలై04( ప్రజాజ్యోతి ):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ... బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయిందని, రాజ్యాంగ విరుద్ధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దేశం అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఉందని అన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు హక్కులు కోల్పోతున్నారని, బీజేపీ చెర నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తోందని పేర్కొన్నారు.అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యమాన్ని తీసుకొని గ్రామ గ్రామానా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ముందుకు పోతున్నాం అన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్ల పై తిరిగితే జరిమానాల తో పాటు కేసులు నమోదు

**-సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్**



**సుల్తానాబాద్ జులై 4 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్, పట్టణం తో పాటు గ్రామాలలో రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు తిరిగితే జరిమానాలతోపాటు కేసులు నమోదు చేస్తామని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన భూత గడ్డ చంద్రయ్య తన కేజీవీల్ ట్రాక్టర్ తో రోడ్డుపై వెళుతుండగా అదుపులోకి తీసుకున్నామని అదుపులో తీసుకున్న కేజీ వీల్ ట్రాక్టర్ ను తాసిల్దార్ బషీరుద్దీన్ కార్యాలయానికి తరలించడంతో తహసిల్దార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటిసారి తప్పుగా 5000 రూపాయల జరిమానా విధించారని తెలిపారు..రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ వాడకం నిషేధించడం జరిగిందనీ కేజ్ వీల్స్ ట్రాక్టర్ ఓనర్ చంద్రయ్యకు సూచించారు.కేజ్ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై తిరగడం ద్వారా రోడ్లు శాశ్వతంగా చెడిపోతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని వివరించారు, గ్రామాలలో రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ లు తిరుగుతూ కనబడితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10,000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కేజీ వీల్ ట్రాక్టర్ ను సీజ్ చేస్తామని తెలిపారు.

# పీర్ల పండుగ కి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

**భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు**



**జమ్మికుంట ,జూలై 04 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మోహర్రం పండుగ సందర్భంగా పీర్ల పండగ ఉత్సవాలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిస్తున్నారు.. కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం తేడాలు లేకుండా గ్రామంలో ప్రజలు తమ మొక్కులను చెల్లించారు. మొహరం పండుగకి పది రోజుల ముందుగా పీర్ల ను తయారు చేసి భక్తులకు దర్శనం అందించడానికి ముస్లిం సోదరులు ఏర్పాటు చేస్తారు. ఈ ఉత్సవాలు ఈనెల 6న మోహర్రం పండుగతో ముగుస్తాయి.

# ఎల్బీ స్టేడియం బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణుల పయనం

**అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్, ఖర్గేకు ఘన స్వాగతం**




**కరీంనగర్ బ్యూరో, జూలై 04, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన గ్రామ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమం ఆత్మవిశ్వాసంతో నిండి,స్ఫూర్తిదాయకంగా కొనసాగానుందని.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ అధ్యక్షులు గౌరవనీయ మల్లికార్జున ఖర్గేకు ఘన స్వాగతం తెలపడం జరిగిందన్నారు, ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో స్థానిక పద్మనగర్ కాంగ్రెస్ కార్యాలయం నుండి ఒక భారీ కాన్వాయ్ బయలుదేరిందన్నారు.జెండా ఊపి కాన్వాయ్ ప్రారంభించిన వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోందని ముఖ్యంగా రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలు ప్రశంసనీయమని అన్నారు.దేశవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహించిన “జై బాపూ” “జై భీమ్” “జై సంస్కృతి” ఉద్యమానికి తన మద్దతును తెలియజేస్తూ, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేసిన ప్రతినిధులకు సన్మానం చేయడం ఎంతో గర్వకారణమని ఆయన వ్యాఖ్యానించారు.ఈ భారీ కాన్వాయ్‌లో అనేక మంది కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఖర్గేకు ఇచ్చే ఈ ఘన స్వాగతం ద్వారా తెలంగాణ కాంగ్రెస్ లో ఉన్న ఐక్యత, నాయకత్వ పట్ల నిబద్ధత మరింత బలంగా ఆవిష్కరించబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వచ్చిన ప్రతి కార్యకర్తకు నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లందకుంట ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా ఇంఛార్జి రాజశేఖర్



**ఇల్లందకుంట,జూలై04( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ ని కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్చి గొట్టే రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలోని యువత లోన్ ఆప్స్, బెట్టింగ్ అప్స్ బారిన పడకుండా సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పిస్తూ మండల పరిధిలో బెల్టు షాప్స్ మూయించాలని కోరారని తెలిపారు.

# రోడెక్కిన శివాజీ బీడీ కార్మికులు

బీడీ కార్మికులకు నాణ్యతమైన తునికాకు సరఫరా చేయాలి

నాసరికం తునికాకు వాపసు తీసుకోవాలి

నెల అంతా చేతినిండా పని కల్పించాలి

పిఎఫ్ ఉన్న బీడీ కార్మికులకలందరికీ4000 రూ జీవన భృతి ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు



**మెట్ పల్లి ప్రతినిధి,జులై 4, ప్రజా జ్యోతి :** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండలం లోని వెల్లుల్ల సెంటర్లో ని శివాజీ బీడీ కార్మికులకు సరఫరా చేసే నాసరికంతునికాకు వాపసు తీసుకొని నాణ్యతమైన తునికాకు సప్లై చేసి నెలకు సరిపడా ముడి సరుకు ఇచ్చి చేతినిండా పని ఇవ్వాలని తెలంగాణ ఏఐటీయూసీ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా ,సుతారి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మెట్పల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామ శివారులో గల రాజ్ కమల్ (శివాజీ బీడీ ), బీడీ సెంటర్ పరిధిలో 32 బ్రాంచ్ లు గలవు ప్రధానంగా వెల్లుల్ల,జగ్గసాగార్, విట్టంపేట, ముత్యంపేట, బండలింగాపూర్,ఆత్మకూర్ గ్రామాల నుండి 1500 మంది మహిళా బీడీ కార్మికులు వాహనాల ద్వారా ఉదయం తరలివచ్చి శివాజీ బీడీ సెంటర్ ముందు ధర్నా రాస్తారోకో చేసి మేనేజర్ ను నిలదీశారు. గత కొన్ని నెలలుగా బీడీ ఫ్యాక్టరీ నుండి నాసరికం ( థర్డ్ పార్టీ)ముక్కుడు దొడ్డ నలుపు తదితర రకాలుగా నిలువ ఉన్న ఆకు బీడీ కార్మికులకు అంటగట్టడంతో 1000 బీడీలకు ఇస్తే 500 బీడి లకే సరిపోతుందని మిగతాది కొనుగోలు చేసి తొట్టి నింపుతూ తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాసరికం తునికాకు సరఫరా నిలిపి వేయాలన్నారు నిల్వ ఉన్న కరాబాకును కటింగ్ చేసి పై కత్తిరించి ఇవ్వాలని లేదా 300 గ్రాముల వరకి పెంచాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం నెలలో 26 రోజులు పని కల్పించాలని లేనిపక్షంలో ఎడల రోజు 1000 బీడిలకు నష్టపరిహారంగా కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం2014 కటాఫ్ తేదీ ఎత్తివేసి పిఎఫ్ ఉన్న ప్రతి బీడీ కార్మికులకు 2000 నుండి 4000 రూపాయల జీవన భృతి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ నుండి పదవి విరమణ పొందిన బీడీ కార్మికులకు 1000 రూపాయల నుండి5000 రూపాయలకు కనీస పెన్షన్ పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఈనెల 9న జాతీయ సమ్మెలో బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలపాలని కోరారు. మేనేజర్ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి వెంటనే తెలిపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అనంతరం బీడీ కార్మికులు నిరసన ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నేతలు ఎండి ఉస్మాన్ , రాజన్న, లత పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగుల తీరు మారేనా

- విధులకు హాజరు కాకపోయినా రిజిస్టర్ లో సంతకాలు

- అధికారుల అండదండతో ఉద్యోగుల ఇష్టారాజ్యం

- చర్యలు తీసుకున్న తీరు మార్చుకొని ఉద్యోగులు





**హుజురాబాద్, జూలై 4, (ప్రజా జ్యోతి)** అధికారులు చర్యలు తీసుకొని ఆస్పత్రి సిబ్బందిని సస్పెండ్ చేసిన... ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తనిఖీలు చేసిన సిబ్బంది తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఇటీవల కొంతమంది కిందిస్థాయి సిబ్బందితోపాటు ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో పాటు, కొంతమంది సిబ్బందిని తొలగించినప్పటికీ వీరి తీరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. జిల్లాస్థాయి అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ వీరిలో మాత్రం మార్పు లేదు. నిత్యం హుజురాబాద్ పట్టణంతోపాటు వివిధ మండలాలు చెందిన రోగులు ఈ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారు. కానీ వారికి వైద్యం అందడం లేదు. తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహించి రిఫర్ టు ఎంజీఎం అని రాస్తూ ప్రవేట్ ఆసుపత్రులకు తరలించిన విషయంలో సుమారు 18 మంది కిందిస్థాయి ఉద్యోగులతో పాటు ఆర్ఎంవో ను సస్పెండ్ చేసిన విషయం విధితమే. అధికారులు మారినప్పటికీ ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలోనూ సిబ్బంది పనితీరులను ఎలాంటి మార్పు జరగలేదని ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పై దృష్టి సారించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**- విధులకు హాజరు కాకపోయినా రిజిస్టర్లో సంతకాలు:**వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడ ఉన్న పుష్టిగా తినవచ్చు అనే చందంగా ఉంది ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరు. అధికారుల అండదండలు మెండుగా ఉండడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. కొంతమంది ఉద్యోగులు విధులకు గైరాజరైన హాజరు పట్టికలో వారి సంతకాలు దర్శనమిస్తాయి. విధులకు హాజరు కాకపోతే సీఎల్ అని రాసి ఉన్న దానిపై వైట్నర్ వేసి మరి వారి సంతకాలను పెడుతున్నారంటే వారికి అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

**- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమా:**సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపించడం వల్లే సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతినిత్యం ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని విభాగాల సిబ్బంది పనితీరుపై పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలాంటి పొరపాట్లు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ఆసుపత్రి అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు సైతం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరును పర్యవేక్షించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం



**మెట్ పల్లి ప్రతినిధి, జులై 4, ప్రజా జ్యోతి :** పట్టణంలోని ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మణెమ్మ ఆదేశానుసారం సి.బి.ఈ ఈవెంట్ లో భాగంగా శుక్రవారం ఇందిరానగర్ మూడో వార్డు అంగన్వాడి సెంటర్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూపర్వైజర్ ప్రతిభ పిల్లలతో అక్షరాభ్యాసం , సున్న నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఎత్తులు, బరువులు, తీయడం శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించడం జరిగింది. దీనితో పాటు అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ సపోర్టింగ్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి తల్లులకు పిల్లలకు పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి,ఆయా పద్మ, తల్లులు జయశ్రీ రమ్యకృష్ణ రమ్య లహరి మనిషా వర్ష, పిల్లలు శ్రీ హన్సి, విశ్వక్, దక్షిత్, కళ్యాణి, దివ్య, విహార్ రియాన్సీ తల్లులు పిల్లలు పాల్గొన్నారు..

## అభిమాన నాయకుడి పుట్టినరోజున రక్తదానం - మరోకరికి ప్రాణదానం.



**మెట్ పల్లి ప్రతినిధి, జులై 4, ప్రజాజ్యోతి :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగరావు గారి పుట్టినరోజు సందర్భంగా. మెట్పల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ తన అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా అత్యవసర సమయంలో తన రక్తం ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తదానం చెయ్యడం జరిగింది. అదే సమయంలో కోరుట్ల పట్టణంలోని ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నస్రీన్ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమని కుటుంబ సభ్యులు తెలుపుతూ పేషెంట్ వాళ్లకు ఎవరు లేరని చెప్పడంతో బ్లడ్ బ్యాంక్ లో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పుల్లూరి వెంకటేష్ గారి రక్తం పేషెంట్ వాళ్లకు అందించడం జరిగింది. ఒక పక్క అభిమానం చాటుకుంటు మరోపక్క ప్రాణధాతగా నిలిచిన పుల్లూరి వెంకటేష్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హన్మాండ్లు, మెట్పల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, నాయకులు రవి, రమేష్ విజయ్, అరుణ్ తదితరులు అభినందించారు.

## నేషనల్ హైవే పై పూల మొక్కలు నాటిన మున్సిపల్ సిబ్బంది



**మెట్ పల్లి ప్రతినిధి, జులై 4, ప్రజా జ్యోతి:** ఒక మార్పు - అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో వన మహోత్సవము లో భాగంగా శుక్రవారం మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో, నేషనల్ హైవే పైన పూల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగినది. షెడ్యూల్ ప్రకారంగా చెట్లను నాటి వాటిని సంరక్షింపజేయాలని ఉద్దేశ్యంతో కార్యక్రమం ద్వారా పట్టణంలోని 22వ వార్డ్ లో నేషనల్ హైవే లో పూల మొక్కలు, వివిధ రకాల మొక్కలను పట్టణ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో మొక్కలను నాటడం జరిగినది. కమిషనర్ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి లోపల 6 మొక్కలు నాటాలని మున్సిపల్ కార్యాలయం ద్వారా మొక్కలు ఇవ్వడం జరుగుతుందని ఆ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపినారు మెట్పల్లిని పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్ ,ఎండి నిజాం,అశోక్,నరేష్ వనమహోత్సవ సిబ్బంది పాల్గొన్నారు.